కశింకోటలో టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - కశింకోట: టీడీపీ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా వైసీపీ అవినీతిని, గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రచారం చేయాలని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రతి బూత్ స్థాయిలో టీడీపీ యువత, మహిళా కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 60రోజులు కష్టపడితే టీడీపీ అధికారంలోకి రాగానే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తామని అన్నారు. గురువారం కశింకోట లో మండల టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు కార్యక్రమంలో పీలా గోవింద్ సత్యనారాయణ, దాడి రత్నాకర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఆసరా పేరుతో 34 లక్షల మంది డ్వాక్రా మహిళలకు జగన్ రెడ్డి టోకరా పెట్టాడు అని అన్నారు. జగన్ రెడ్డిని నమ్ముకొని చట్ట విరుద్ధంగా దొంగ ఓట్లను నమోదు చేసిన అధికారులూ జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పీలా శ్రీకాంత్, కాయల మురళిధర్, ఉగ్గిని రమణ మూర్తి, పెంటకోట రాము, సిద్ధి రెడ్డి శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ, కాండ్రేగుల సతీష్, ఒమ్మి సత్యనారాయణ,ఆనాల తాతి నాయుడు, నైనాశెట్టి రమణారావు, కృష్ణ, షేక్ బాబర్, విజయ్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంత సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పాడేరు: గిరిజన ప్రాంత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ అల్లూరి జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయా లని, గిరిజనులు పండించే పంటలకు గిట్టుబాటు ధర, పోడు

పట్టాలు మంజూరు చేయాలన్నారు. కాఫీ పెండింగ్‌లో ఉన్న బకాయి బిల్లును తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు వినతి అందించారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు విష్ణు మూర్తి, ఇ.పోతురాజు, డి.కృష్ణ, కూడా రాధాకృష్ణ, సెగ్గే సత్తిబాబు, జల్లి రాజుబాబు, అమర్, చంటిబాబు, సింహాచలం, జి.కామేశ్వర రావు, మువ్వల లక్ష్మణరావు, ఎస్.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం జగన్ ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-మధురవాడ: అందరికీ ఉచితంగా వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహించిన "జగనన్న ఆరోగ్య సురక్ష"లో భాగంగా గురువారం మారికవలస రాజీవ్ గృహకల్ప కోలనీలో నిర్వహించిన రెండో విడత వైద్య శిబిరం విజయవంతంగా సాగింది. గురువారం ఆ కాలనీలోని జీవీయంసీ కళ్యాణ మండపంలో ఉ:10గం.నుండి మధ్యాహ్నం3గం.ల వరకు నిర్వహించిన ఈ శిబిరానికి 577మంది హాజరై వైద్య పరీక్షలు

చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన వైద్యులకు డా. చైతన్య నేతృత్వం వహించారు.

త్వరలో అందరికీ లబ్ది

విశాలాంధ్ర - నక్కపల్లి: టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో వల్ల త్వరలో అందరికి లబ్ది చేకూరుతుందని రాబోయే ప్రభుత్వం టీడీపీదేనని మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటి అనే కార్యక్రమం నక్కపల్లి వెంకటనగర్ కాలనీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ మహాశక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకి 1500 రూపాయిలు, తల్లి వందనం పేరుతో చదువుకున్న ప్రతి విద్యార్థుల అందరికి

ప్రతి సంవత్సరం 15000, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు 20000 వేలు, యువ గళం పథకం ద్వారా నిరుద్యోగులకు నెలకు 3000 వేల, ఆడవారికి ఉచితంగా బస్సు ప్రయాణం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల ఉమామహేశ్వరరావు, అల్లాడ తాతారావు, టౌన్ ప్రెసిడెంట్ అద్దూరి లోవరాజు, మొండి నానాజీ, సకురు స్వామి, సకురు శ్రీను, సకురు భాస్కర్, అప్పలనరస, మణి, కృష్ణవేణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పదిమంది ఎస్ఐలకు స్థానచలనం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎస్సైల బదిలీలలో జిల్లాకు చెందిన పదిమంది ఎస్ఐలకు స్థాన చలనం కలిగిస్తూ ఎస్పీ కేవీ మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఈ బదిలీలలో ఇప్పటివరకు అనకాపల్లి రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ నర్సింగ్ రావు ఎన్ హెచ్ స్కేడుగు బదిలీ చేశారు. మునగపాక ఎస్సైగా ఉన్న మహమ్మద్ అలీ షరీఫ్‌ను అనకాపల్లి టౌన్ కు బదిలీ చేశారు. వి ఆర్ లో ఉన్న కే.రమేష్ బాబును కసింకోటకు పరవాడ ఎస్సైగా ఉన్న జీ. తేజేశ్వరరావును అనకాపల్లి రూరల్‌కు బదిలీ చేశారు. విఆర్‌లో ఉన్న ఎస్.సోమశేఖర్రావును అనకాపల్లి ట్రాఫిక్‌కు బదిలీ చేశారు. ఎస్.రాయవరం ఎస్ఐగా ఉన్న పి. ప్రసాదరావును మునగపాక బదిలీ చేయగా సబ్బవరం ఎస్సైగా ఉన్న డి. లక్ష్మీనారాయణ, కే కోటపాడుకు, నక్కపల్లి ఎస్సై ఏ.వీరభద్రరావును ఎస్. రాయవరానికి అనకాపల్లి టౌన్ ఎస్సై డి.వెంకన్నను డిటిసి అనకాపల్లికి, వీఆర్వో ఉన్న శ్యామలరావును పరవాడకు బదిలీ చేస్తూ ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండల కేంద్రం కే.కోటపాడు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం తమ డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వ పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు బందారు రామసత్యం అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పెండింగ్‌లో ఉన్న డిఆర్ బకాయిలు విడుదల చేయాలని, 11వ పి.ఆర్.సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, హెల్త్ కార్డుల ద్వారా అన్ని వ్యాధులకు గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో వైద్యం అందించాలని నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ రమేష్ బాబుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయలు, కె.సరోజిని, జి.అప్పలనాయుడు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా నిలబడాలన్నదే జగన్ తపన

విశాలాంధ్ర - జి.మాడుగుల: నిరంతరం గిరిజనులను ఆదుకోవాలని వారికి అండగా నిలవాలని వారి పురోభివృద్ధికి కృషి చేయాలని సీఎం జగన్ తపన పడుతున్నారని ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలంలో గురువారం నిర్వహించిన వైయస్సార్ సంబరాల్లో భాగ్యలక్ష్మి, పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజు పాల్గొని మాట్లాడారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడే విధంగా చేయాలని ఆలోచనతోనే 0 వడ్డీ, వైయస్సార్ చేయూత, స్త్రీనిధి వంటి పథకాలను తీసుకొచ్చారని చెప్పారు. జి.మాడుగులకు సంబంధించి 63 గ్రూపులకు గానూ 637 మంది సభ్యులు ఉన్నారని వారికి 12 లక్షల 35 వేల రూపాయల వరకు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా జగనన్న పాలన

విశాలాంధ్ర - పరవాడ: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన ప్రజా రంజకంగా, పారదర్శకంగా సాగుతుందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ అన్నారు. గురువారం జీవీఎంసీ 84వ వార్డు సాలాపువానిపాలెంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్ళలో కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వివరించారు.

ఈ సందర్భంగా సచివాలయం వద్ద సంక్షేమ లబ్ది డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. అలాగే రూ.27.70 లక్షల తో నిర్మించనున్న సిసి డ్రైన్ కల్వర్టు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి సచివాలయ కన్వీనర్ సంతోష్, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నదియా, నాయకులు అప్పలరాజు, శ్రీను, నూకరాజు, రామకృష్ణ, సాలాపు రాజు, అప్పారావు, బాబురావు, కృష్ణ, పరదేశి, దొరబాబు, పైడినాయుడు, పడమటయ్య, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లంబసింగి పంచాయతీ చిత్రాల గొప్పు కూడలిలో సూరెడ్డి అప్పలనాయుడు ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఎస్ ఉమామహేశ్వరి సౌజన్యంతో నిర్వహించు కంప్యూటర్, టైలరింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కరస్పాండెంట్ ఉమామహేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ శిక్షణలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందిన మహిళలు, పురుషులు అర్హులేనన్నారు. కంప్యూటర్, టైలరింగ్ రంగాలలో ఉపాధి అవకాశాలు దక్కించుకోవాలని ఆ ప్రకటనలో ఆమె సూచించారు.

భయబ్రాంతులకు గురి చేయడం తగదు

విశాలాంధ్ర - ముంచిం గి పుట్టు: మండలంలోని రంగభ యలు, లక్ష్మీపురం, బరడ, బాబూ సల పంచాయతీ పరిధిలో మారుమూల గిరిజన ప్రజలను ఎస్సై కే.రవీంద్ర గత ఆరు నెలల క్రితం నుండి భయభ్రాంతులకు గురిచేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచి వారిపై అక్రమ కేసులు బనాయిం చడంపై మారుమూల గిరిజనులు గురువారం మండల కేంద్ర పరిధిలో గల ఇందిరా కాలనీ నుండి ర్యాలీ చేప ట్టారు. అమాయక గిరిజన ప్రజలపై గత ఆరు నెల లుగా పంచాయతీ పరిధిలోగల ఆయా గ్రామాల ప్రజలపై దాడులు చేయడం, కేసులు బనాయించడం తగదన్నారు. జి.మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ఆందోళన కారు లను స్థానిక స్టేషన్‌కు పిలిపించి జరిగిన విషయంపై ఆయా గ్రామ పెద్దలతో ఫిర్యాదును తెప్పించి వారితో చర్చించి ఇకపై ఎలాంటి సమస్య లేకుండా తగిన చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ కే.త్రినాథ్, వైస్ ఎంపీపీ సత్య నారా యణ, లైకొన్, వి.సాధురం, కే.వెంకటరావు, జే.సుఖ దేవ్, కే.హరి, నీలకంఠం, పి.భీమరాజు, గణపతి పాల్గొన్నారు.

వీసీని అభినందించిన విదేశీ విద్యార్థులు



విశాలాంధ్ర- విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిని గురువారం ఉదయం పలువురు విదేశీ విద్యార్థులు అభినందించారు. కార్యాలయంలో ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని కలిసి ఇథియోపియా, కాంబోడియా, వియత్నాం తదితర దేశాలకు చెందిన విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసారు. రెండవ పర్యాయం ఏయూకు ఉపకులపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఏయూ రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్రం విభాగ విద్యార్థులు వీసీ ప్రసాద రెడ్డికి శుభాకంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఇంజనీరింగ్, ఆర్ట్స్, సైన్స్ కళాశాలలకు చెందిన విద్యార్థులు వీసీ ప్రసాద రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు రానున్న మూడు సంవత్సరాలు ఏయూను మరింత అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

అక్రమ మట్టి తరలింపు లారీల పట్టివేత

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం పెదముషి డివాడలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీలను పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎలాంటి అనుమ తులు లేకుండా మట్టిని తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేయగా తెల్లవారు మూడు గంటల ప్రాంతంలో మట్టిని తరలిస్తూ రెండు డంపర్ లారీలతొ పాటు ఒక జేసీబీ పట్టుబడింది.

కాగా పట్టు బడిన వాహనాలను స్టేషన్ కు తరలించి తదుపరి చర్యల నిమిత్తం మైన్స్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.

గిరిజన గ్రామాలకు మొబైల్ సౌకర్యం కల్పించడమే లక్ష్యం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మారుమూల గిరిజన గ్రామాలకు మొబైల్ సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని లైగండ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎయిర్టెల్ సెల్ టవర్‌ను గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జూన్ నెలలో 100 సెల్ టవర్లను ప్రారంభించామని, ఇప్పుడు మరో 300 సెల్ టవర్లను ప్రారంభిస్తున్నామని చెప్పారు. రూ.400 కోట్ల పెట్టుబడితో సెల్ టవర్లను నిర్మించడం జరుగుతుందని చెప్పారు. మూడు నెలలకు ఒకసారి సెల్ టవర్లను ప్రారంభిస్తామ న్నారు. ప్రతి ఇంటికి పారదర్శకంగా సంక్షేమ పథ కాలు అందించడానికి ముందడుగు వేస్తున్నామ న్నారు. అరకు ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధికి, సంక్షేమ పథకాలను పారదర్శంగా అందించడానికి మొబైల్

నెట్వర్క్ కనెక్టివిటీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర, జాయింట్ కలెక్టర్ కె.కార్తిక్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ కె .వేణుగోపాల్ ,తహశీల్దారు నాగమ్మ, గిరిజన సంక్షేమ శాఖ ఏఈఈలు అభిషేక్ ,ధ్రువ ఎం.పి.డి.ఓ బి.ఉషారాణి, స్థానిక జడ్పిటిసి జానకమ్మ, ఎం.పి.పి. ఈశ్వరి, హుకుంపేట జడ్పిటిసి అర్.మత్స్య లింగం, ఎం.పి.టి.సి రామారావు, సర్పంచ్ శాంతి , వెలుగు ఎసి కృష్ణారావు ,లైగండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ అధికారుల అవినీతికి అడ్డే లేదా

ఏఐటీయూసీ జిల్లా కో కన్వీనర్ అమర్

విశాలాంధ్ర - పాడేరు: గిరిజన సహకార సంస్థ ద్వారా గిరిజన ప్రజానీకానికి అత్యంత ముఖ్యంగా ఉపయోగపడేలా ఏర్పాటు చేసిన జీసీసీ సంస్థలో పెద్ద ఎత్తున ఆర్థిక దోపిడీ జరుగుతుందని ఏఐటీయూసీ అల్లూరి జిల్లా కో కన్వీనర్ అమర్ అన్నారు. 2019 నుండి రాష్ట్ర ప్రభుత్వం కాఫీ, మిరియాలు ఇతర పంటలను, వస్తువులు కొనుగోలు చేయుటకై కోట్లాది రూపాయలు విడుదల చేస్తే ఆ నిధులను జిసిసి అధికారులు పెద్ద ఎత్తున దుర్వినియోగం చేశారని అన్నారు. అప్పట్లో చింతపల్లిలో మేనేజర్‌గా ఉన్న సింహాచలం కాఫీ కొనుగోలు విషయంలో సుమారు 57 లక్షల రూపాయలుగా పైబడి గిరిజన ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. జి.మదుగులలో 30 లక్షలకు పైబడి మేనేజర్ కొండబాబు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. సుమారు 150 కోట్ల వరకు అనేక తప్పులు తడకలతో లెక్కలు చూపించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఉన్నాయని అన్నారు. వీటిపై మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్ ఎటువంటి ఆడిట్లు నిర్వహించకుండా అవినీతిపరులకు కొమ్ము కాయడం తప్ప వారిపై చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అవినీతికి పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓటు హక్కు సద్వినియోగంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. భారతదేశ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను నిలబెడతామని, ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఉద్యోగులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బి రమేష్ ప్రసాద్, డి.చంద్రం, ఏవివి సూర్యప్రతాప్, సీజీఎంలు ఎం.రామకృష్ణ, వి.విజయలలిత, జె.శ్రీనివాసరావు, బి.రామచంద్రప్రసాద్, డి.సుమన్ కళ్యాణి, అచ్చి రవికుమార్, పి.శ్రీనివాస్, ఎస్.హరిబాబు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అరకులోయ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జాతీయ సేవ పథకం, రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో 14 జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ వేణుగోపాల్,

ఎంపీడీవో సిహెచ్ వెంకటేష్ మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవసరమని పేర్కొన్నారు. యువత దేశ నాయకులని ఎన్నుకోవడంలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.నాగబాబు, ఎలక్షన్ డీటీ మత్య రాజు, మహిళ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకరాలు డాక్టర్ కె.స్వర్ణలత, ఎన్ఎస్ఎస్పివోలు వై.విజయలక్ష్మి, పి.చలపతిరావు పాల్గొన్నారు.

గాజువాక సిటీ: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చట్టివానిపాలెం భాస్కర్ విద్యా నికేతన్ పాఠశాలలో 8,9 తరగతుల విద్యార్థులచే నమూనా

ఓటింగ్ ప్రక్రియ నిర్వహించి ఓటింగ్ విధానంపై, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులు అవగాహన కల్పించారు. పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కర రావు మాట్లాడుతూ మన దేశంలో ప్రతీ 5సం.లకు ఒకసారి జరుగు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో 18సం. లు నిండిన ప్రతీ భారతీయుడు తన ఓటు హక్కు ను వినియోగించుకోవాలన్నారు. ఈ నమూనా ఓటింగ్ ద్వారా 8, 9 తరగతి విద్యార్థుల సి.పి.యల్‌లుగా యస్.ప్రజ్ఞ, యమ్.మణికంఠలను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమీ టీచర్, కరెస్పాండెంట్ పి.రమాదేవి పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఉన్న మనం 18సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఎన్టీఆర్ మైదానం నుండి రోటరీ క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. దేశానికి దిశా నిర్దేశం చేసే చట్టసభలను మనం ఎన్నుకోవాలన్నారు. ఎన్నికల

కమిషన్ నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు అనేక చర్యలను చేపట్టి అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ,

యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డి.సూర్య ప్రకాష్‌రావు, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అడిషనల్ ఎస్పీ బి.విజయ భాస్కర్, అసిస్టెంట్ కలెక్టర్ బి. స్మరణ రాజ్, డిఆర్వో బి.దయానిధి తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: దేశంలో మార్పు ఓటు వెయ్యడం ద్వారానే సాధ్యపడుతుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి

అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటు వజ్రాయుధం అని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు వై.అనసూయదేవి, ఎన్.నదియా, వి.అంజలీదేవి, ఎ.సంధ్యారాణి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - అనంతగిరి: ఆటో డ్రైవర్లంతా నిబంధనలు పాటించాలని జెడ్పీటీసీ దీసరి గంగరాజు అన్నారు. అనంతగిరి మండలం దముకు ఆటో యూనియన్‌తో సమావేశమై మాట్లాడారు. ఆటో కార్మికులు ఆటోలపై అధారపడి జీవనోపాధిని గడుపుతున్నారని, కుటుంబ పోషణ కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఆటో కార్మికులు మంచి నడవడికతో మెలగి జాగ్రత్తలు పాటించాలన్నారు. రవాణాశాఖ రూల్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ ఇతర వాహన కాగితాలు పోలీసు వారు కల్పించే అవగాహన కలిగి ఉండేలా చూసుకో వాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల

కార్యదర్శి, టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య, ఆటో యూనియన్ అధ్యక్షుడు నేగెల సుందరరావు, కార్యదర్శి సామేయ్యేలు, కోశాధికారి సేంబీ సుందర్‌రావు, మాదల రాము, బాలరాజు, గిరిజన సంఘం నాయకుడు నరాజీ సురేష్ బాబు ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర - భీమిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఈనెల 27న భీమిలిలో జరగనున్న శంఖారావం బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సంగివలస గ్రామం అక్రమాని వారి కల్లాలలో ఈ ఏర్పాట్లు ముమ్మరం చేశారు. విశాఖ డీసీపీ కె.శ్రీనువాసురావు సభ ప్రాంగణాన్ని, రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తూ ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సభకు హాజరయ్యే వీఐపీలకు, నాయకులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

వైభవంగా పునర్వసు నక్షత్ర హోమం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహా లక్ష్మీనృసింహ స్వామివారు స్వర్ణనరసింహ కవచం అవతారంలో మూలవిరాట్ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి ఆలయంలో స్వర్ణ సంపెంగలతో పుష్పార్చన ఘనంగా జరిగింది. అదేవిధంగా దేవస్థానం ఉప ఆలయమైన సీతారామ ఆలయంలో పునర్వసు నక్షత్రం హెూమం వైభవంగా

జరిగింది. గంగాధర వద్దగల రామాలయంలో ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి సమక్షంలో వేద పండితులు అర్చక స్వాములు పూజలు చేశారు. స్వామివారిని ఆంధ్రప్రదేశ్ న్యాయ శాఖ ముఖ్య కార్యదర్శి సత్య ప్రభాకర్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.

పాఠశాలకు కలర్ ప్రింటర్ వితరణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ఉన్న ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ తరపున పాస్టర్ ప్రేమదాస్ ఆధ్వర్యంలో ఎస్.నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.15 వేలు విలువైన కలర్ ప్రింటర్ ను అందించారు. ఈ సందర్భంగా ప్రేమదాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటందనే ఉద్దేశ్యంతో పాఠశాలకు అవసరమైన ప్రింటర్ ను ట్రస్ట్ తరపున అందించడం జరిగిందన్నారు. ట్రస్ట్ ద్వారా అందించిన సహాయాన్ని పలువురు హర్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాస్టర్ ప్రేమ్ కుమార్, పాస్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: బడిఈడు పిల్లలందరినీ పాఠశాలలకు పంపించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. మండలంలోని కంద్రూం పంచాయతీ సర్రాయి గ్రామంలో రూ.3 లక్షలతో ఆధునీకరించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దాలని విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఈ కె.వేణుగోపాల్, ఏఈ అభిషేక్, వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్‌రావు, సర్పంచ్ కిముడు హరి తదితరులు పాల్గొన్నారు.

430 మందికి 'ఉజ్వల' గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి ఆధ్వర్యంలో వేములవలస ధీరజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా 430 మందికి ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేయించారు. ఇక్కడి

భారత్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ మన్నే నరేష్ కుమార్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుమార స్వామి మాట్లాడుతూ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వీవీవీ ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో అనందపురం మండలంలో ఇప్పటి వరకు 1600మంది లబ్ధిదారులకు కనెక్షన్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పాకల పాటి రవిరాజు, రాష్ట్ర బ్యాంకింగ్ సెల్ కన్వీనర్ కేవీ.రమణతో సహా ఆ విభాగానికి చెందిన వివిధ ప్రాంతాలు, విభాగాల నేతలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: ఈనెల 28న రాజమండ్రిలో నిర్వహించే పాత పెన్షన్ సాధనకై యూటీఎఫ్ నిర్వహించే సభను విజయవంతం చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎస్.రాజు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. గురువారం మండల కేంద్రంలోని శారద నికేతం పాఠశాల ఎదుట ఓట్ పర్ ఓపీఎస్ పోస్టర్‌లను యూటీఎఫ్ నేతలు ఆవిష్కరించారు. పాత పెన్షన్ సాధనకై అన్ని రాజకీయ పార్టీల వైఖరి తెలియపరచాలని, మేనిఫెస్టోలలో 30 శాతం ఐఆర్ గురించి తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.ధర్మారావు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసమూర్తి, త్రినాధం, రాజేంద్రప్రసాద్, చిన్నబ్బాయి, కృష్ణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: ఓట్ ఫర్ ఓపీఎస్ అనే నినాదంతో రాజమండ్రిలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పుడిగి దేముదు, మండల కార్య వర్గ సభ్యులు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పూర్వ సహ అధ్యక్షులు శెట్టి రాంబాబులు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, మండల కార్య వర్గ సభ్యులు పి.వి.రమణ, బి.విజయ కుమార్, ఎస్.గంగరాజు, పుడిగి నాగేశ్వరావు,

జాకేరు సుధా రాణి, గార నారాయణరావు, జమితి సత్యనారాయణ, ఎస్.మోహన్, అమ్మారావు, ఎల్.సింహాచలం, రామగోపాల్, విఅప్పలనాయుడు, కె.వి.వి రామరాజు, కె బుద్దు, సింహాద్రి పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్‌ను కలిసిన ఆర్పీ పట్నాయక్

విశాలాంధ్ర - చింతూరు: రాగాలతో రోగాలు నయం అవుతాయన్న నానుడి ఏమో కానీ ఆయుర్వేదం అందరినీ దగ్గరికి పిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు అనే దానికి నిదర్శనమే బుధవారం సాయంత్రం ఒడిస్సా రాష్ట్రం ఇస్మాయిల్ నగర్ లోని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ఆశ్రమానికి ఆర్పి పట్నాయక్ విచ్చేయడం విశేషం. సినీ నిర్మాత, దర్శకులు, నటులు, సినీ గాయకులు ఆర్.పి.పట్నాయక్ వచ్చారు. అని క్యాంపులో ఉన్న రోగులు కోలాహలంగా నిండిపోయింది. కానీ జమాల్ ఖాన్‌కు మాత్రం ఆయన గురించి సరిగా తెలియకపోవడంతో మామూలుగా వచ్చే పేషెంట్లు మాదిరిగానే తొలుత పలకరించినప్పటికీ అసలు విషయం తెలుసుకున్న తర్వాత ఆర్పి పట్నాయక్ ను సాదరంగా ఆహ్వానించి గౌరవించి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు.

సమస్యల పరిష్కారానికే గడప-గడపకూ

విశాలాంధ్ర - చీడికాడ: ప్రజా సమస్యలు పరిష్కారం కావడానికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడపకు కార్యక్రమం ప్రవేశపెట్టారని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని గురువారం గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నది లేనిది ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చీడికాడ నుండి కొండవీదికి వెళ్లే తారు రోడ్డును ఎంపీపీ పాఠశాలలో నాడు నేడు పథకం ద్వారా చేసిన పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కే కోటపాడు జడ్పిటిసి అనురాధ, ఎంపీపీ కూరచా జయమ్మ, నారాయణమూర్తి, జడ్పిటిసి లాలం శారదావరలక్ష్మి, జానకిరామ్, మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు, పరవాడ మహేష్, యర్ర అప్పారావు, ఈర్లీ చైతన్య, గొల్లవిల్లి స్వామినాయుడు, సుంకర శ్రీను, పరివాడ రామారావు, గెంజి బాలాజీ, తాసిల్దార్ రాణి ఎంపీడీవో జయప్రకాశరావు, ఎంఈఓ బోంజిబాబు పాల్గొన్నారు.

టూరిజం ప్రైవేట్ టెండర్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - అరకులోయ: ఆంధ్రప్రదేశ్ టూరిజం డెలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) ఈ నెల 22 తేదీన జారీచేసిన టెండర్ వెంటనే రద్దు చేయాలని లేకుంటే న్యాయపోరాటం చేస్తామని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి (ఎపిటిడిసి) కి హెచ్చరించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధనకార్యదర్శి పి బాలదేవ్ బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీ హక్కులు,చట్టాలు 1/70 చట్టం పీసా గ్రామ సభ లను ఉల్లంఘించి జగన్ ప్రభుత్వం తమ అనుమయులకు కట్టబెట్టేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకులోయ, అనంతగిరి, చింతపల్లి మండలాల పరిధిలో గల టైడా, అనంతగిరి, అరకులోయ మయూరి హిల్ రిసార్ట్స్, లంబసింగి యూనిట్లను ప్రవేట్ వారికి ప్రభుత్వ అనుమయులకు అప్పగించడం కోసం టెండర్ ప్రక్రియకు తెరలేపిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఆదివాసి హక్కులు చట్టాలు అడుగడుగునా ఉల్లంఘిస్తూ ఆదివాసులకు నమ్మించి ద్రోహం చేస్తుందని ఏపీటిడిసి జారీచేసిన ఇ టెండర్ రద్దుచేయాలని డిమాండ్ చేసారు.

ఆధ్యాత్మిక పర్యాటకంపై క్లియర్‌ట్రిప్, ఫ్లిప్‌కార్ట్ రాయితీలు

విశాలాంధ్ర -విశాఖ సిటీ: భారతదేశంలో ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఫ్లిప్‌కార్ట్ కంపెనీ అయిన క్లియర్‌ట్రిప్ 'దర్శన్ డెస్టినేషన్స్'ని ప్రారంభించినట్లు ప్రకటించింది. విభిన్న తరహా సదుపాయాలు ప్రయాణికులకు అందించేందుకు క్లియర్‌ట్రిప్ తన వంతు కృషి చేస్తోంది. ఈ ఆఫర్ ఫ్లిప్‌కార్ట్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా అందుబాటులో ఉంటుంది. "దర్శన్ డెస్టినేషన్స్"కింద కొనసాగుతున్న ఇన్షియేటివ్ గా, క్లియర్‌ట్రిప్ మరియు ఫ్లిప్‌కార్ట్ ట్రావెల్ కూడా వివిధ మతపరమైన గమ్యస్థానాలకు విమానాలులి, హెూటళ్లు బస్సులలో ప్రత్యేక ఛార్జీలను ప్రారంభిస్తున్నాయి.

నటి స్నేహతో కంప్లైంట్ నూతన ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జైడస్ వెల్నెస్ లిమిటెడ్ కు చెందిన ప్రముఖ హెల్త్ ఫుడ్ డ్రింక్ అయిన కాంప్లాన్, సుప్రసిద్ధ దక్షిణ భారత నటి స్నేహ తో తమ నూతన ప్రచారం "ఐయామ్ కంప్లాన్ బాయ్/గర్ల్" ను ప్రారంభించింది. కొత్త కమ్యూనికేషన్‌లో స్నేహ ఎదుగుతున్న పిల్లల కోసం ప్రోటీన్ యొక్క ఆవశ్యకతను వెల్లడించనున్నారు. ఇతర ప్రముఖ పిల్లల ఆరోగ్య ఆహార పానీయాల కంటే 63 శాతం ఎక్కువ ప్రోటీన్‌ను కలిగి ఉన్న కాంప్లాన్‌ను ఉత్తమ పరిష్కారంగా సిఫార్సు చేస్తున్నారు. స్నేహ దక్షిణాది ప్రాంతాల్లో బ్రాండ్ యొక్క నూతన కథనాన్ని వివరించనున్నారనికాంప్లాన్ కొత్తగా ప్రారంభించిన ప్రచారం గురించి జైడస్ వెల్నెస్ సీఈఓ తరుణ్ అరోరా తెలిపారు.

జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ భగవంత్కేసరి, డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం: థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న యాక్షన్ఎంటర్టైనర్ భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ నెల 28వ తేదీన అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతోకలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీవేదికను జీ తెలుగు అందిస్తోందన్నారు. నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ హిట్ భగవంత్కేసరి 28వ తేది సాయంత్రం 5:30 గంటలకు మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగాసూపర్ జోడిప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీతెలుగులో మాత్రమే ప్రసారమవుతుందన్నారు. సక్సెస్ఫుల్ నాన్ఫిక్షన్ షోలతో అలరించిన జీ తెలుగు ఈఆదివారం సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడిని ప్రారంభిస్తోందనీ తెలిపారు. చాలా రోజుల విరామం తర్వాత ప్రముఖ యాంకర్ ఉదయ భాను జీతెలుగు సూపర్ జోడి షోతో రీఎంట్రీ ఇవ్వనున్నారన్నారు. ఈ షోకి న్యాయనిర్ణేతలుగా ఎవర్గ్రీన్నటి మీనా, ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘుమాస్టర్, హీరోయిన్శ్రీదేవి విజయ్ కుమార్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా జీ తెలుగు 'బనావో బేటీకో షేర్' కాంటెస్ట్నినిర్వహించనుందన్నారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్ప్రైజ్ గిఫ్ట్ పొందుతారనీ వివారించారు.

యడ్లవీధి వార్డు సచివాలయం ప్రారంభం

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం పట్టణంలోని యడ్ల వీధిలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన వార్డు సచివాలయాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ ఆధ్వర్యంలో వార్డు నెంబర్ ఓరుగంటి నాగమణి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ కలలు కన్న స్వరాజ్య స్థాపనకు వార్డు సచివాలయాలే పట్టుకొమ్మలు అన్నారు. సచివాలయాల ద్వారా పౌర సేవలు నిరాటంకంగా సాగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. జి. కాసు, తహసీల్దార్, ఎం.పి.డి.ఓ. శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పింఛనదారుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ప్రభుత్వ పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ పింఛను దారులు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. పిఆర్సి అరియర్స్ వెంటనే చెల్లించాలని, డి.ఆర్. ఏరియర్స్ చెల్లించాలని, హెల్త్ కార్డులపై చికిత్సలకు రూ. 2 లక్షల నుండి రూ.4 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని, గుర్తింపు పొందిన అన్ని ఆసుపత్రులలో అన్ని చికిత్సలకు క్యాష్ లెస్ వైద్యం చేయాలని, 1వ తేదీకి పింఛన్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చక్కా వెంకట రమణ మూర్తి, శ్రీపాద సత్యనారాయణ మూర్తి, వేప సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ గెలిచేది జగనన్నే

విశాలాంధ్ర - పెందుర్తి: ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో గెలిచేది వైసీపీ మాత్రమేనని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికార బాధ్యతలు చేపట్టడం ఖాయమని వైసిపి నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరరావు స్పష్టం చేసారు. జీవిఎంసీ 94వ వార్డు వైసిపి కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని ఓడించడానికి ప్రతిపక్షాలు, మీడియా కుమ్మక్కైనారని విమర్శించారు. అధికారం కోసం చివరికి స్వర్గీయ వైఎస్సార్ కుటుంబలో చిచ్చు పెట్టారని మండిపడ్డారు. వైఎస్ షర్మిల అవగాహన లోపంతో ప్రతిపక్షాల ఉచ్చులో పడ్డారని ఆవేదన వెలిబుచ్చారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కేవలం 10 శాతం మంది మాత్రమే వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

జనసేన మండల కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడిగా బైలుపూడి గ్రామానికి చెందిన గంట్ల వరాహమూర్తి, ఉపాధ్యక్షుడిగా సన్యాసినాయుడు మజ్జి కృష్ణలతో పాటుగా 18 మంది కార్యదర్శి ప్రధాన కార్యదర్శి సంయుక్త కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వరాహమూర్తి మాట్లాడుతూ మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముద్రు, ఈస్వార్ ప్రసాద్, రాము, తులసి జనసైనికులు పాల్గొన్నారు.

డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర- మాకవరపాలెం: మండలంలోని పెన్షన్ దారులకి డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని మెడికల్ బిల్లులు క్లియర్ చేయాలని మాకవరపాలెం పెన్షన్ దారుల సంఘం అధ్యక్షుడు కే రామారావు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షన్ దారులను ప్రభుత్వం పట్టించు కోలేదని తమ న్యాయమైన కోర్కెలను వెంటనే చెల్లించాలని ఆయన అన్నారు. సంఘ కార్యదర్శి వి.రంగ రాజు మాట్లాడుతూ హెల్త్ కార్డులు ఉన్నవారికి ప్రైవేట్ హాస్పిటల్లో వెంటనే చికిత్స చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వు లు జారీ చేయాలని అన్నారు. తహశీల్దార్ ప్రసాద్ రావుకి మెమో రాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ నూక రాజు, అచ్చిశ్వరరావు, జి ఆర్ ఎస్ ఎన్ రాజు, శేష గిరి రావు, రుత్తల వెంకట్రావు, దుర్గయ్య, కే కృష్ణ పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్

విశాలాంధ్ర - మారేడుమిల్లి: మారేడుమిల్లి పంచాయతీ సెక్రటరీ పి.విజయ్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. మారేడుమిల్లి నుండి జీఎం వలస జంక్షన్ వరకు రోడ్ ఇరువైపులా పేరుకు పోయిన ప్లాస్టిక్ చెత్తను గోను సంచుల్లో ఎత్తి డంప్ ఏరియాకి తరలించారు. ఈ సందర్భంగా సెక్రటరీ విజయ్ మాట్లాడుతూ దుకాణదారులు వినియోగించిన ప్లాస్టిక్ వ్యర్థాలను చెల్లా చెదురుగా పారేయకుండా ప్రతి దుకాణదారుడు డస్ట్ బిన్ వినియోగించాలన్నారు.

భూమి లేని పేదలకు పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-రాంబిల్లి: మండలంలో లాలంకోడూరు గ్రామంలో ఎస్ సి, బిసి లు పూర్వం నుండి సాగులో వున్న వారికి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు(కన్నబాబు) కృషితో శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ)ల చేతులమీదుగా ఎస్ సి, లకు 17 పట్టాలు బిసి లకు 6 పట్టాలు ఒక్కరికి 1.4 సెంట్ల చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి ఎమ్మార్వో పి.భాగ్యవతి, మండలం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆఫ్‌లైన్‌లో టెస్ట్ మ్యాచ్ టిక్కెట్ విక్రయాలు

ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి

విశాలాంధ్ర - పీఎం పాలేం: ఫిబ్రవరి 2 నుంచి 6వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా జరగనున్న భారత్ - ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న 2వ అంతర్జాతీయ టెస్టు మ్యాచ్ కోసం శుక్రవారం నుంచి ఆఫ్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు ప్రారంభించనున్నట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరి 6వ తేదీ వరకు పీఎం పాలెంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ క్రికెట్ స్టేడియం, ఫిబ్రవరి 1వ తేదీ వరకు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో టికెట్లు విక్రయించనున్నట్లు తెలిపారు. రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు టికెట్లు విక్రయించేలా ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా ఈ నెల 15వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో టికెట్లు విక్రయిస్తున్న విషయం తెలిసిందే.

ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉన్న టికెట్ల ధరల వివరాలు..

రోజుకు రూ.100సీజన్‌కు రూ.400
రోజుకు రూ.200సీజన్‌కు రూ.800
రోజుకు రూ.300సీజన్‌కు దంరూ.1,000
రోజుకు రూ.500సీజన్‌కు రూ.1,500

రోజుకు 2,850 మంది క్లబ్ క్రీడాకారులకు ఉచిత ఎంట్రీ ఉంటుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా లోయర్ పెవిలియన్ సీజన్ టికెట్లను విశాఖపట్నంలో కేవలం రూ.1500లకు అందుబాటులో ఉంచినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి తెలిపారు.

యూనివర్సిటీలు రాజకీయాలకు అతీతంగా నడవాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశ్వవిద్యాలయాలు రాజకీయ కేంద్రాలుగా మారుతున్నాయని, రాజకీయాలకతీతంగా నడవాలని మాజీ శాసనమండలి సభ్యులు పి.ఎ.ఎన్. మాధవ్ అన్నారు. గురువారం పౌర గ్రంథాలయంలో "గాడి తప్పిన విద్యా వ్యవస్థ' పై జరిగిన చర్చ గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. పివిఎన్ మాధవ్ ప్రసంగిస్తూ మాతృభాషలోనే విద్యా బోధన ఉండాలని ప్రభు త్వాలు మాతృ భాషలో అత్యున్నత విద్యాసంస్థలను ఏర్పాటుచేసి ఆదరించాలన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వఇంచార్జ్ చైర్మన్ ప్రొఫెసర్ కె.ఎస్. చలం ప్రసంగిస్తూ ప్రపం చంలో భారత దేశంలో తప్ప మిగిలిన అన్ని దేశాలలో ప్రాథమిక విద్యను ఆయా ప్రభుత్వాలే అందిస్తున్నాయన్నారు. విద్యా రంగంలో ఉన్న అసమానతలే వర్గసమాజాన్ని ప్రోత్సహిస్తున్నా యని తెలిపారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్లో గత ఐదు సంవత్సరాలుగా ఒక్క టీచర్ను గాని ఒక అధ్యాపకుని గాని నియమించలేక పోవడం వలన విద్యా ప్రమాణాలు ఘోరంగా పడిపోయాయి అని అన్నారు. సరైన ప్రణాళిక లేకుండా ప్రాథమిక విద్యలో పలు మార్పులు చేయడం వలన 7 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుండి మానుకున్నారని తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయాలయ పూర్వ రిజిస్టర్ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రైవేటు విద్యాసంస్థలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అవకాశం రద్దు చేయడం వలన పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారని వివరించారు. కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ దూర విద్య కేంద్రం పూర్వ సంచాలకులు ప్రొఫెసర్ పి.హరి ప్రకాష్, కృష్ణ యూనివర్సిటీ పూర్వ ఉప కులపతి సుంకర రామకృష్ణ, ఆంధ్ర విశ్వవిద్యాలయాలలు మానవ వనరుల మేనేజ్మెంట్ విభాగ పూర్వ ఆచార్యులు కే.జాన్, సామాజిక కార్యకర్త నర్రా సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఈవో ధర్మారెడ్డిని తక్షణమే డిస్మిస్ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అక్రమ ఆస్తుల కేసులలో శిక్ష తప్పదని భావించిన జగన్ రెడ్డి న్యాయ వ్యవస్థలను కూడా మేనేజ్ చేయాలని కుట్రలు చేస్తున్నారని ఇందులో భాగంగానే ఏపీ హైకోర్టులో కీలక న్యాయమూర్తికి తన బినామీలైన టి టి డి ఈవో ధర్మారెడ్డి, వేమిరెడ్డి, ప్రభాకర్ రెడ్డిలను, వినియోగించారని సదరు జడ్జికి రెండు కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన బంగారు రిస్ట్ వాచ్‌ను ఎర వేశారని జడ్జి విసిరి కొట్టడంతో వారి పన్నాగం పారలేదు అని సదర జడ్జి ఈ ఉదంతాన్ని సుప్రీంకోర్టుకి తెలియజేశారని వార్తలు వస్తున్నాయని దీనిపై సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వం సిబిఐ చేత ఎంక్వయిరీ చేయించాలని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వ రరావు. ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని వ్యవస్థలను మొదట నుంచి మేనేజ్ చేస్తున్న జగన్ రెడ్డి చివరకు న్యాయ వ్యవస్థను సైతం వదిలిపెట్టలేదని గతంలో తన మిత్రుడు గాలి జనార్ధన్ రెడ్డి సిబిఐ కోర్టు జడ్జి పట్టాభి రామారావు కి లంచాలు ఇస్తూ పట్టుబడి అప్రతిష్ట పాల య్యారని పనులన్నింటికీ టీటీడీ ఈవో ధర్మారెడ్డి వినియోగిస్తున్నారన్నారు. హిందువులు పవిత్ర ంగా భావించే ఏడుకొండల ను ఉద్దేశపూ ర్వకంగా అపవిత్రం చేస్తున్నారని తక్షణమే ధర్మారెడ్డి డిస్మిస్ చేయాలని కేంద్రం జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు ఆడారి కిషోర్ కుమార్ , రాష్ట్ర పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశి, నోబెల్ టీచర్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మల ఆర్థిక భరోసాకే వైఎస్సార్ ఆసరా

విశాలాంధ్ర - రాంబిల్లి: మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యూ.వి.రమణ మూర్తిరాజు (కన్నబాబు) పేర్కొన్నారు. గురువారం రాంబిల్లి మండల తుఫాన్ బిల్డింగ్ ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ కె.ఎస్.కొండలరావు అధ్యక్షత వహించారు. మహిళా సంఘ సభ్యులతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు(కన్నబాబు), యువి సుకుమార్ వర్మలు ప్రారంభించారు. అనంతరం 1156 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన రూ.8,07,95 ,325ల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు రాజు మాట్లాడుతూ మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుందని భావించిన ముఖ్యమంత్రి మహిళల ఆర్థికాభివృద్ధికి తన పరిపాలనలో విశేష కృషి చేశారన్నారు. ఎంపీపీ జి.శిరీషా శ్రీనుబాబు, మండల కన్వీనర్ పిన్నమరాజు కిషోర్ బాబు, తహశీశీల్దార్ పి.భాగ్యవతి, వెలుగు ఏపీఎం డి.పద్మ, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ రేబాక రాము పాల్గొన్నారు.

కేసుబోయిన త్రినాధ్ నుండి ప్రాణహాని

విశాలాంధ్ర - పెందుర్తి: మండలంలోని పెదగాడి గ్రామపంచాయితీ సర్పంచ్ కేసుబోయిన లావణ్య భర్త వైసిపి నాయకుడు త్రినాద్ నుండి తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని అధికారులు తగిన రక్షణ కల్పించాలని ఆ గ్రామానికి చెందిన నీటిపల్లి రమేష్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసుబోయిన త్రినాద్ అనేక భూ అక్రమాలకు పాల్పడుతుం డటంతో తాను జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, ఆయన సంభందిత అధికారులకు, అక్రమార్కులకు నోటీసులు పంపించారని తెలిపారు. దీనిపై అక్కసు పెంచుకున్న త్రినాద్, అతని కుటుంబానికి చెందిన మహిళలపై దాడి చేసినట్లు తనపై కేసుపెట్టారని వాపోయారు. తనపై జరుగుతున్న దాడులకు సంభందించి ఎన్ని కేసులు పెట్టినా పట్టించుకోని పోలీసులు, అధికార పార్టీ నాయకుల వత్తిడి మేరకు తనపై తప్పుడు కేసు నమోదు చేసి వేధిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మరోవైపు రెవెన్యూ అధికారులు కూడా అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తూ త్రినాద్ అక్రమాలను పట్టించు కోవడం లేదని మండిపడ్డారు. దీంతో త్రినాద్ తనను, తన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అతని ద్వారా తనకు తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, తనకు ఏమి జరిగినా త్రినాదే బాద్యుడని రమేష్ పేర్కొన్నారు.

ప్రతీ బాలిక ధైర్యంగా ముందుకు నడవాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ విద్య, ఆరోగ్యం, ఉద్యోగాల్లో సమాన అవకాశాల కోసం మాత్రమే కాకుండా బాలిలక హక్కుల గురించి అవగాహనను పెంపొందించుకోవాలని బెహరా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుకన్య అన్నారు. బెహరా కళాశాలల ఎండీ డా. బెహరా చైతన్య ఆదేశాల మేరకు కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కామేశ్వర్ కుమార్, కే.కామేశ్వర రావు అధ్వర్యంలో కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కీర్తి, ధన లక్ష్మి, హేమ, రాజ్యలక్ష్మి, దివ్య, వసంత, శివ కుమారి, లిజి, వైష్ణవి, విద్యార్థులు పాల్గొన్నారు.

27న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: విశాఖ జిల్లా భీమిలిలో ఈనెల 27న జరిగే వైసిపి బహిరంగ సభను జయప్రదం చేయాలని అరకు అసెంబ్లీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే ఆశావాహులు సమర్ధి రఘునాథ్ పిలుపునిచ్చారు. మండలంలోని కితలంగి పంచాయతీ పూలుగుడ గ్రామంలో బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ వైసిపి నాయకులు గురువారం ప్రతి గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతోనే గిరిజన ప్రాంత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి టి రాందాస్, మాజీ వైస్ సర్పంచ్ కే సత్యానందం, జి పూర్ణ, మాజీ సర్పంచ్ బి చెల్లయ్య, జి బాబురావు మాజీ ఎంపిటిసి దుక్కు, వైస్ సర్పంచ్ ప్రతిమ, అర్జున్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గ భవాని అంబలం పూజ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రముఖ పారిశ్రామిక వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి. ఆర్) నివాసం వద్ద బుధ వారం రాత్రి శ్రీ దుర్గా భవాని అంబలం పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గురు భవానిలు, భజనలు చేసి పాటలు పాడారు. గురుభవానికి చిరు సత్కారం చేసి షీల్డ్ బహుకరించారు. అనంతరం ఎం.వి.ఆర్ కుటుంబ సమేతంగా పడి వెలిగించి, భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు సంజు టీం సభ్యులు, అధిక సంఖ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

విశాలాంధ్ర - పాడేరు: రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. జిల్లా పరిధిలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అమ్మినా, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా శాంతికి భంగం కలిగించేలా వ్యవహరించేందుకు అవకాశం వున్న వ్యక్తుల కదలికలపై గట్టి నిఘా వుంచి బైండోవర్లను విస్తృతం చేయాలన్నారు. ఎవరైనా సారా, అక్రమ మద్యం, గంజాయి, డ్రగ్స్ అమ్మినా, రవాణా చేసినా 93811 23100కు సమాచారం ఇవ్వాలన్నారు.

నిర్మాణాల్లో నిర్లక్ష్యం...పూర్తయ్యేది ఎప్పటికో

విశాలాంధ్ర - దేవీపట్నం: అధికారుల అలసత్వం చిన్నారులకు శాపంగా మారింది. నిధుల లేమితో అంగన్‌వాడీ కేంద్రాలు అసంపూర్తిగా మిగిలి పోవటంతో చిన్నారులు నిలువ నీడ లేక పరాయి చెంత తలదాచుకుంటున్నారు. దేవీపట్నం మండలంలో శరభవరం పంచాయితీ ఉప్పయ్యపాలెంలో దేవారం పంచాయితీ చిన్నారిగండిలో డి.ఎన్.పాలెం పంచాయితీ ములకలగూడెంలో చొప్పకొండ పంచాయితీ యర్రమెట్ల గ్రామంలో అంగన్ వాడీ కేంద్రాలు నిర్మాణదశలో అసంపూర్తిగా మిగిలిపోయాయి. గిరిజన గ్రామాల్లో పౌష్టికాహారం అందక చిన్నారులు రక్త హీనతతో సతమతమౌతుండగా పట్టించుకోవలసిన సంభందిత అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.

వనవాసి ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర - దేవీపట్నం: వనవాసి ఆంధ్ర కళ్యాణ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో 250 మంది వృద్ధులకు, వికలాంగులకు రగ్గులు పంపిణీ చేశారు. దేవీపట్నం మండలంలోని వి.రామన్న పాలెం, చొప్పకొండ పంచాయితీల్లో సుమారు 9 గిరిజన గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో వనవాసి తరపున నాగాలాండ్‌కు చెందిన అఖిల భారత వనవాసి ఆశ్రమం ప్రముఖ్ బిండే శ్రీకృష్ణ, చిరుకూరి రాధా కృష్ణ, ఇరగ వరపు పద్మావతి, బండి మురళి కృష్ణ, జిల్లా వనవాసి కార్యదర్శి గుడ్ల అంక శ్రీనివాస్ రెడ్డి, గుత్తేడు బాల్ రెడ్డి, కృష్ణా రెడ్డి, కారం చెల్లన్న దొరలతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పాన్ షాపుల ముసుగులో బెల్ట్ షాపులు

విశాలాంధ్ర - రంప చోడవరం: రంప చోడవరం డివిజన్ కేంద్రంలో పాన్ షాపులు మందు బాబులకు స్వర్గదామంలా మారాయి. పాన్ షాపులు బెల్ట్ షాపులుగా ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. ఆదివారం సంత రోజు ఈ వ్యవహారం చాలా గుట్టుగా సాగుతుంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు మద్య నిషేధం పక్కాగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు తామరాకుపై నీటి బొట్టుల్లా మారగా మన్యంలోనే కాక ఎక్కడ చూసినా మద్యం విచ్చలవిడిగా దొరకటం మందుబాబులకు సువర్ణావకాశంలా మారింది. అక్కడక్కడా అడపాదడపా దాడులు జరుగుతున్నా సంబంధిత అధికారులకు కాసులు వరంలా మారింది. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని మహిళలు కోరుతున్నారు.

28న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కే.కోటపాడు: సంఘమిత్ర రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఉచిత చెవి ముక్కు గొంతు మరియు మహిళల గర్భాశయ కాన్సర్ వ్యాధుల వైద్య శిబిరం ఈనెల 28 ఆదివారం ఉదయం 10 గ నుండి మధ్యాహ్నం 1గ వరకూ గొందు పాలెం, హైస్కూల్ ఆవరణలో జరుగునని సొసైటీ కార్యదర్శి బొంతు మంగపతి ఒక ప్రకటనలో తెలిపారు. కె.జి.హెచ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బండారు రామచంద్రరావు తదితర వైద్య బృందం పాల్గొంటున్నారు. రోగులకు వైద్య పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా వినికిడి యంత్రాలు ఇవ్వబడునని తెలిపారు. ఈ సదావకాశాన్నికె.కోటపాడు మరియు దేవరాపల్లి మండల గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉన్నత విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు

విశాలాంధ్ర - ఆనందపురం: వెల్లంకి జిల్లా పరిషత్ హై స్కూల్ లో కెరీర్ పై అవగాహన సదస్సు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వృక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు కాకర సురేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాకర సురేష్ కుమార్ మాట్లాడుతూ యువతను చదువుపై దృష్టి పెట్టి, రాబోయే పరీక్షలలో మంచి ఫలితాలను సాధించాలనే ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వృక్ష ఫౌండేషన్ అధ్యక్షులు కాకర సురేష్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు సాడి శంకర్, కిరణ్, పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్కే బీచ్ ప్రాంతంలో బీచ్ నిర్వహణ, షోర్ పంపింగ్ పనులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆర్కే బీచ్ ప్రాంతంలో బీచ్ నిర్వహణ, షోర్ పంపింగ్ పనులను పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు గురువారం ప్రారంభించారు. సామాజిక బాధ్యతలో బాగంగా పోర్టు చేపట్టిన ఈ పనులను డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మూడేళ్లలో 57.26 కోట్ల రూపాయలతో 6.3 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వే పనులను పోర్టు డ్రెజ్జింగ్ కార్పొరేషన్ కు కేటాయించింది. కాంట్రాక్టులో బాగంగా రెండో ఏడాది 19.09 కోట్ల రూపాయల విలువైన 2.1 లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను డిసిఐ తవ్వనుంది. ఈ పనులను డీసిఐ 30 రోజుల పాటు కొన సాగించనుంది. ఈ సందర్భంగా పోర్టు , డిసిఐ చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు మాట్లాడుతూ విశాఖపట్నం యొక్క సహజ త్వాన్ని కాపాడేందుకు ముఖ్యంగా ఆర్కే బీచ్ మరియు సబ్ మెరైన్ పరిసర ప్రాంతాలను కవర్ చేస్తూ పోర్టు నిధులతో గడచిన కొన్నేళ్లుగా బీచ్ నిర్వహణ పనులను చేపట్టినట్లు వెల్లడించారు. అవుటర్ హార్బర్ లో పేరుకున్న ఇసుకను ఆర్కే బీచ్ పరిసరాలలో నింపుతూ... విశాఖలో బీచ్ కోత నివారణకు పోర్టు కట్టుబడి ఉందని చైర్ పర్సన్ తెలిపారు. డ్రెజ్జింగ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీ దుర్గేష్ కుమార్ దూబె , పోర్టు చీఫ్ విజిలెన్స్ అధికారి శ్రీ పిఎస్ లింగేశ్వర స్వామి, కెప్టెన్ కెఎం చౌదరి(జిఎం బిడి మరియు సిహెచ్ ఓడి), పోర్టు కార్యదర్శి వేణుగోపాల్ పోర్టు, డ్రెజ్జింగ్ కార్పోరేషన్‌లకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - పరవాడ: కులమతాలు, పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆధర్శంగా నిలిచారని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. గురువారం పరవాడలో నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా పథకం నాలుగోవిడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలన్ని ప్రారంభించిన అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. నియోజకవర్గం మొత్తంగా నాలుగోవిడత కింద రూ.105.81కోట్లు జమచేయగా, మండలంలోని రూ.12.92 కోట్లు స్వయం సహాయక సంఘాల పభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. ఒక్క పరవాడ మండలంలోనే నాలుగు విడతల్లో మొత్తం రూ.51.64 కోట్లు మహిళల ఖాతాల్లో జమచేసామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బూన అప్పలరాజు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యధర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, ఎంపీడీవో హేమసుందరరావు, డ్వాక్రా ఏపీఎం కనకమ్మ, సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర - రావికమతం: చోడవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో జిల్లాలో అగ్రగామిగా, అలాగే చోడవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గంలో గంధవరం నుంచి రోలు గుంట వరకు తారు రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటికే సుమారు 1900 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి అనేక రకాల అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో అత్యధిక నిధులు చోడవరం నియోజకవర్గానికి వెచ్చించడం జరిగింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థకు సంబంధించి నియోజకవర్గంలో 98% ఇప్పటికే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్కు, తారు రోడ్ల నిర్మాణాలు, డ్రైన్లు సిసి రోడ్లు, కమ్యూనిటీ బిల్డింగ్స్, చేతి బోర్లు, మొదలగు పనులను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇంకా నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో మరల వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అలాగే చోడవరం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని ఆయన కోరారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల 23 పంచాయితీ పరిధిలో రానున్న సార్వత్రిక ఎన్నికలలు సజావుగా సక్రమంగా జరిగేందుకు మండల ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని జిమాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో పాత్రికేయులతో మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయతీల పరిధిలో రహదారులు మెరుగుపడిందని పంచాయతీ కేంద్రాలవద్దే ఓటు హక్కును వినియోగించు కునేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు. రానున్న ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల వాహనాలు ముమ్మరంగా తనిఖీలు చేపట్టే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు తనిఖీ సమయంలో పోలీసులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కే. రవీంద్ర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర - హుకుంపేట: పీఎం ఎఫ్ ఎం ఈ.పథకం ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూకురు పంచాయతీ సర్పంచ్ డి సత్యవతి కోరారు. మండలం లో గల సూకూ రు గ్రామపంచాయతీ సచివాలయ కార్యాలయంలో

గురువారం ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెస్ సొసైటీ సహకా రంతో ఎస్ హెచ్ జి గ్రూపులకు వివో ఎస్ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా 90 శాతం సబ్సిడీ ఋణసౌ కర్యం కల్పిస్తూ లబ్ధిదారుడికి వ్యాపార అభి వృద్ధి కావలసిన ఆధునిక పరికరాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ సింహా చలం మండల హార్టిక ల్చర్ ఆఫీసర్ ప్రియాంక, సీఈవో నాగమణి, స్థానిక వీఆర్వో రాజేశ్వరి,హార్టికల్చర్ అసిస్టెం ట్ కృష్ణ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే సందర్బంగా క్రోమా రాయితీలు

విశాలాంధ్ర -విశాఖ సిటీ: భారతదేశ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని, టాటా గ్రూప్ నుండి భారతదేశపు మొట్టమొదటి విశ్వసనీయమైన ఓమ్ని-ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ అయిన క్రోమా, దాని అత్యంత సరసమైన ఆకర్షణీయమైన రిపబ్లిక్ డే సేల్‌ను సగర్వంగా ప్రకటించింది. జనవరి 20 నుండి జనవరి 28, 2024 వరకు జరిగే ఈ వారం రోజుల అమ్మకాలు , క్రోమా యొక్క విస్తృత స్థాయి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను సరసమైన ధరలో అందించాలనే దాని నిబద్ధతను వెల్లడి చేస్తుంది.

27న భీమిలి సభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - జీకేవీధి: ఈనెల 27న భీమిలిలో తలపెట్టిన సీఎం జగన్ బహిరంగ సభను జయప్రదం చేయాలని జీకే వీధి వైస్ ఎంపీపీ సప్పగేడ్డ ఆనందరావు కోరారు. గురువారం పార్టీ శ్రేణులుతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్ణయించుకున్న 25వ తేదీన కార్యక్రమం రద్దు కావడంతో ఆ కార్యక్రమాన్ని 27వ తేదీకి మార్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుల శ్రీరాములు, బాలరాజు, పడల్, గిరి, పంచాయతీ కన్వీనర్ శంకర్ పూజారి బాలరాజు, గబ్బులంగి బుజ్జిబాబు కోరారు.

దారకొండ ప్రభుత్వ ఆసుపత్రికి టిబి మిషన్ మంజూరు

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు క్షయ రోగులను పరీక్షించడానికి టిబి ఆర్‌టిపీసీఆర్ మిషన్ అధికారులు అందజేసారని

వైధ్యాధికారులు డాక్టర్ నాగభూషణం, డాక్టర్ డి.కె.హిమబిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎస్ అశోక్, ఎస్‌టిటు ఎస్‌ఎవిఎ వెంకటరావు, సతీష్, ఎల్ టి కృష్ణ, ఫార్మాసిస్ట్ రమణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

సారా తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలో గల నుర్మతి పంచాయతీ వాకపల్లి టీ జంక్షన్ వద్ద గురువారం వాహన తనిఖీలు నిర్వహి

స్తుండగా అటుగా సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నలభై లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు స్థానిక ఎస్సై, శ్రీనివాస్ తెలిపారు, నిందితుల నుర్మతి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

4వ విడత ఆసరా సొమ్ము విడుదల

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం జడ్డంగి జిల్లా పరిషత్ పాఠ శాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడారు. జగన్ ఇచ్చిన మాట ప్రకారమే డ్వాక్రా సంఘాలకు 4వ విడత ఆసరా సొమ్ము 2కోట్ల 70 లక్షల

విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జగన్ ప్రభుత్వం ఒక రాజవొమ్మంగి మండలానికి సంక్షేమ పథకాల ద్వార అక్షరాల 175కోట్ల రూపాయలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సింగిరెడ్డి రామ కృష్ణా, ఎంపిపి గోము వెంకటలక్ష్మి,జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ఇతర సర్పంచ్లు, ఎంపిటిసిలు,ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - కే కోటపాడు : ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మాడుగుల నియోజకవర్గ ఎన్నికల అధికారి , డిప్యూటీ కలెక్టర్ టి రాజు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కే కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం యువకులతో సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కొత్తగా ఓటు హక్కు పొందే యువకులు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా మంచి చేసే వారిని ఎన్నుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ఓటు అమ్ముకోవడం నేరమని , ఒక్క ఓటు ఐదేళ్లపాటు నీ భవిష్యత్తును నిర్ణయించునుందని అన్నారు. ఓటు వలన కేవలం నేతల తలరాతలే కాకుండా మన తలరాతలు మార్చే శక్తి ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో విధిగా ఓటు వేయాలని యువకులను కోరారు. అనంతరం యువకులు, మహిళలచే ప్రతిజ్ఞ చేయించి సమావేశంలో వృద్ధ ఓటర్లను సన్మానించారు. పాఠశాల ఆవరణలో మానవహారం ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగం పై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో ప్రసాద్ ఎంఈఓ డివిడి ప్రసాద్ ఇన్చార్జి హెచ్ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం ఉషోదయ కళాశాల డీన్ శ్రీనాధు వెంకట వాసు ఆధ్వర్యంలో విద్యార్థులు, మండల రెవెన్యూ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో ఓటు హక్కు అత్యంత అరుదైనదిగా

తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ డీన్ వెంకట వాసు, హెచ్. డి. టి. లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారి డి. లక్ష్మీనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. వెంకటగిరి, జూనియర్ అసిస్టెంట్ పి. వెంకటేష్, కృష్ణారావు వీఆర్వోలు ఉషోదయ ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి అప్పలనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ బెహరా కళాశాల లొ ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం జరిగింది. చైనా, జపాన్, అమెరికా వంటి దేశాల్లో అరవై ఏళ్లకు పైబడినవారు అధికంగా ఉంటే మన భారత్ లొ ఇరవై నుండి నలభై ఏళ్ల లోపు వారు అధికంగా ఉండటం గొప్ప విషయమని దీనికి ప్రధాన కారణం ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కలిగి దాన్ని వినియోగించుకోవడమేనని బెహరా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా. బెహరా చైతన్య అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వికసిత భారత్ లో భాగంగా బీజేవైఎం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం వారి అధ్వర్యంలో బెహరా కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు పొందటం, వినియోగంపై అవగాహన



సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఎండి డా. బెహరా చైతన్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపల్ డా. హిందుమతి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య, బిజేవైఎం స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ మరియు అనకాపల్లి ఇంఛార్జ్ సత్య నరసింహ రాజు, సిటీ వైస్ ప్రెసిడెంట్ విమలేష్ జైన్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కామేశ్వర్ కుమార్, కామేశ్వర రావు, కళాశాలల అధ్యాపకులు అనూష ప్రియ, నీరజ, సంతోషి, వరలక్ష్మీ దివ్య, వాసవి, శ్రద్ధ కుమారి విద్యార్థులు పాల్గోన్నారు.

దేవీపట్నం: జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకుని గురువారం దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్నారులకు ముగ్గుల పోటీలు, మానవహారం నిర్వహించారు. సీనియర్ సిటిజెన్లకు శాలువా కప్పి సన్మానం చేసారు.ఇంకా మండల వ్యాప్తంగా విద్యాసంస్థల్లో విద్యార్థులచే ర్యాలీ లు నిర్వహించారు. ఇందుకూరు పేటలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దారు కె.సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దారు రామ కృష్ణ , బూత్ లెవల్ ఆఫీసర్లు శివ, అనూష, శివకుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల రావు కళాశాల ప్రిన్సిపాల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంప చోడవరం: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రంప చోడవరం సబ్ కలెక్టర్

ఎస్ ప్రశాంత్ కుమార్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని డివిజన్ కేంద్రమైన రంప చోడవరంలో గురువారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.ఐటిడిఏ కార్యాలయం నుంచి దేవీపట్నం సెంటర్ వరకు సాగిన ర్యాలీ లో పాల్గొన్న ఆయన విద్యార్థులు చే మానవహారం నిర్వహించారు.అనంతరం లెనోర కళాశాల లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా ముఖ్యమైనవని దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1950 లో ఎన్నికల సంఘం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో రంప చోడవరం డిప్యూటీ డైరెక్టర్ కె అబూ సలేం తహసీల్దారు పి వి జె కుమార్ లు ఓటర్ల హక్కు పై మాట్లాడగా ఓటు హక్కు ఆవశ్యకతను వివరించారు

.అనంతరం ఓటర్ల ఎన్రోల్మెంట్ లో చురుగ్గా పనిచేసిన కొయ్యలగూడెం చిన్నారెడ్డి కి చెరువూరు రామతులసీకి జి లీలా ప్రభాకర్ కు సబ్ కలెక్టర్ చేతుల మీదగా పురస్కారాలు అందజేశారు .పలువురుకి ఓటర్ల కార్డు లు అందజేయటంతో పాటు సీనియర్ సిటిజెన్ లకు శాలువలతో సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు ఎస్ వి వి సత్యనారాయణ బి రాజు ఎస్సై ఎం ఆర్ రాజు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఈ ఏడాది జాతీయ ఓటర్ల దినోత్సవ నినాదం కూడా అదేనని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ఓటర్లకు పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగంలో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా, నిర్భయంగా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, డిప్యూటీ పోలీస్ కమీషనర్ ఆనందరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జిల్లాలో 67.8 శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ మాట్లాడుతూ 2014 నుండి ఓటర్లలో జాగృతి పెరిగిందని, తద్వారా రాష్ట్ర స్థాయిలో ఓటింగ్ శాతం పెరుగుతూ వచ్చిందన్నారు. అంతకుముందు గురజాడ కళాక్షేత్రం నుండి ఉడా చిల్డ్రన్స్ ఎరీనా వరకు ఏర్పాటుచేసిన ర్యాలీలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ ఆనంద్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఆర్ఓలు, జిల్లా అధికారులు, యువ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కూనవరం రెవెన్యూ సిబ్బంది అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కే అనసూర్య మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు

అత్యంత కీలకమైనదని, నిర్లక్ష్యం చేయకుండా తమ హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ర్యాలీ కార్యక్రమంలో వీఆర్వో వెంకన్న పంచాయతీ సెక్రటరీ సురేష్ రెవెన్యూ పంచాయతీ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

జీకేవీధి: ఓటు యొక్క ప్రాధాన్యత ను అందరూ తెలుసుకోవాలని జీకేవీధి తహశీల్దార్ ఎస్ఎల్వి.ప్రసాద్ అన్నారు. గురువారం14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని

స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి మండల కేంద్రం వరకు విద్యార్థులతో ఓటు ప్రాముఖ్యత నినాదాలతో భారీ ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం మండల కేంద్రంలో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో డిటి కుమారస్వామి, ఆర్ఐ మహదేవ్, ఈవోపిఆర్డి పాపారావు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

నక్కపల్లి: ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ అంబేద్కర్ తెలిపారు. ఈ మేరకు గురువారం మండలంలో ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటర్లు, పాఠశాల, కళాశాల విద్యార్ధులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ 18 ఏళ్ళ వయస్సు

నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకొని, ఓటరు గుర్తింపు పొందలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వీసం రామకృష్ణ, వైఎస్ ఎంపిపి నానాజీ, ఏవో సీతారామరాజు, మండల విద్యాశాఖాదికారి కె.నరేష్, హెచ్ఎం రాణిలలిత, ఎన్నికల డిటి తాతాచార్యులు, ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు, రెవెన్యూసిబ్బంది సత్య బంగారు పాప, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రజాస్వామ్య పరిరక్షణలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని స్థానిక డిప్యూటీ తహసిల్దార్ గిడ్డి రాజ్ కుమార్ అన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో ఓటు హక్కు అవగాహనపై గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ క్రమంలో పాఠశాల విద్యార్థులు వేసిన ముగ్గులను రెవెన్యూ, పాఠశాల సిబ్బందితో కలిసి ఆయన

తిలకించారు. అనంతరం స్థానిక వర్తక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులైన సీనియర్ సిటిజెన్లు బొడ్డేటి జోగేశ్వరరావు, పెదిరెడ్ల బేతాళుడులను పాఠశాల ఉపాధ్యాయినీలతో కలిసి రెవెన్యూ సిబ్బంది దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండలరావు, వసతి గృహ అధికారిని సూకరత్నం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం కృష్ణమూర్తి, వీఆర్వో లు ఎస్ కృష్ణారావు, వి చిరంజీవి, పాఠశాల ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, ఝాన్సీ, కమల, ఇతర ఉపాధ్యాయునిలు, పాఠశాల, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రాంలోని స్థానిక తహశీల్దార్ కార్యలయంలో స్థానిక తహశీల్దార్ రాజ్యలక్ష్మి ఆద్వార్యంలో గురువారం ఓటర్ల దినోత్సవాన్ని

పురస్కరించుకొని ఘనంగా నిర్వ హించారు. ఈ నేపధ్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన యువతిలకు బహుమతులు అందిం చారు. మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వృద్ధులకు ఓటర్ల సీనియర్ సిటిజన్ గా సమీదా నారాయణమ్మ, కొండబాబు లను సన్మానించారు. అనంతరం నూతనంగా మంజురైన ఓటరు కార్డులను పివిటిజి కుటుం బాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో డి టి కృష్ణారావు, రిసర్వే డిటి రామ్మూర్తి, సీనియర్ అసిస్టెంట్ మోహన్ రావు,ఆర్ఐ సీతమ్మ, వీఆర్వో డి కొండబాబు, ఎంపీటీసీ కొమ్మరమ, వైఎస్ ఆర్ సీపీ గౌరవ అధ్యక్షులు జి చిన్నసత్యం, వైయస్ సర్పంచ్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి:- ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిష్పక్షపాతంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని తహసిల్దార్ జానకమ్మ అన్నారు. జాతీయ వాటర్స్ డే సందర్భంగా గురువారం ప్రభుత్వ హైస్కూల్ నుండి మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించి, ప్రధాన కూడలి లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జానకమ్మ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి

ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, పిఒపిఆర్డి బానోజీరావు, ఉప తాసిల్దార్ సోమశేఖర్, ఎస్సై రమణయ్య, స్థానిక సర్పంచ్ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, విఆర్వోలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాకవరపాలెం :ఈరోజు జనవరి 25 వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవం పై అవగాహన సందర్భంగా కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఓటు హక్కు - మన బాధ్యతలు గురించి ఎం ఇ ఓ , పి. ఎస్ .ఎన్ .మూర్తి అవగాహన కలిగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం విజయవంతంగా అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారానే సాధ్యమవుతుందని ఆయన వివరించారు.దీనికి సంబంధించిన నినాదాలను విద్యార్థులచే చెప్పించారు.దేశంలో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడం తమ హక్కు మరియు బాధ్యతగా భావించాలని ఆయన ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది సి ఆర్ ఎం టి అరుణ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులు జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞను చేశారు.

యలమంచిలి రూరల్: 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని యలమంచిలి మండలం మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురువారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామస్తులు, విద్యార్థులకు ఓటు హక్కు నమోదు,వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన అహింస సాధనం ఓటు హక్కు అని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన రాజ్యాంగం పౌరులందరికి సమాన ఓటు హక్కును కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కె. సూర్యనారాయణ,ప్రాథమిక పాఠశాల హెచ్ ఎమ్ ఎన్.సత్యనారాయణ,విఆర్వో నాయుడు,వైసీపీ నాయకులు ప్రసాద్,సచివాలయం సిబ్బంది అప్పలరాజు ,శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శారదా పీఠానికి భీమిలిలో 15 ఎకరాల భూమి నజరానా

విశాలాంధ్ర - ఆనందపురం: శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి - ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మధ్య వరస్పర లాభం (క్విడ్ ప్రో కో) కొనసాగిందని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సంచలన ఆరోపణలు చేశారు. భీమిలి లో గురువారం ఆయన మీడియా తో మాట్లాడుతూ.. శారదా పీఠానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి భీమిలిలో 15 ఎకరాల భూమిని అతి తక్కువ ధరకే అప్పగించారన్నారు. కనీసం 100 కోట్ల రూపాయలు విలువచేసే భూమిని అతి కారు చౌకగా చౌకబార ధరకే కట్టబెట్టారని 15 ఎకరాలను శారదా పీఠాధిపతికి ధారదత్తం చేశారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హిందువు కాదని క్రిస్టియన్ అని.. ఈ విధంగా అబద్ధపు ప్రకటన చేసినందుకుగాను స్వరూపానంద సరస్వతికి 15 ఎకరాల భూమిని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నజరానాగా ఇచ్చారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ వరల్డ్ వైడ్ ట్రస్ట్ చైర్మన్ అడారి ఉమాశంకరరావు, విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, బి.సి సెల్ నాయకులు దువ్వి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.